జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 20 | జులై | 2026 • పేజీలు : 4



# అందెశ్రీ జయంతి వేడుకల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి

**సత్తుపల్లి జూలై19(ప్రజాజ్యోతి)** ప్రముఖ గాయకుడు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు కవిగా తెలంగాణ ఉద్యమకారుడుగా అందెశ్రీ అందరికీ ఆత్మబంధువైన జయంతి వేడుకలు హైదరాబాదులోని ఘట్ కేసరి లో గల వారి స్మృతి వన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి



మిగతా 2 లో...

## కామేపల్లి మండలంలో రూ.11.8 కోట్ల అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసిన డిప్యూటీ సీఎం

**అడవి మద్దులపల్లి గ్రామంలో 33/11 KV విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన**



**కామేపల్లి , ప్రజాజ్యోతి** ఇల్లందు నియోజకవర్గ కామేపల్లి మండలంలో 11.8 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అడవి మద్దులపల్లి గ్రామంలో 2.85 కోట్లతో విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణ శంకుస్థాపన చేశారు ఆ తర్వాత 3.95 కోట్లతో తాళ్ల గూడెం– నరసయ్యకుంట బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు అనంతరం ఐదు కోట్లతో ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కామేపల్లి స్మశాన వాటిక రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాజకీయ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# రూ. 1000 కోట్ల వ్యాపార మార్కును అధిగమించిన భద్రాద్రి బ్యాంక్

**ఘనంగా 29వ వార్షిక సర్వసభ్య సమావేశం – ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక డాబాల బజార్ లోని వాసవి కళ్యాణ మండపంలో భద్రాద్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ యొక్క 29వ వార్షిక సర్వసభ్య సమావేశం ఆదివారం సాయంత్రం 5 గంటలకు అత్యంత వైభవంగా జరిగింది. ఈ సభకు బ్యాంకు వాటాదారులు, పురప్రముఖులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార శాఖామాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.బ్యాంకు సాధించిన ప్రగతి ప్రస్థానం (ఆర్థిక నివేదిక): సమావేశంలో చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను, బడ్జెట్ ను ప్రవేశపెట్టగా సభ్యులు కరతాళ ధ్వనుల మధ్య ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మిగతా 2 లో...



## అంబరాన్నంటిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిపూడి జగదీష్ జన్మదిన వేడుకలు

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీర అభిమానిగా, ప్రజాసేవకుడే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జగదీష్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక 44వ డివిజన్ ప్రజల ముద్దుబిడ్డ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిపూడి జగదీష్ జన్మదిన వేడుకలు డివిజన్ వ్యాప్తంగా రంగరంగ వైభవంగా జరిగాయి. నిత్యం ప్రజాసేవలో ఉంటూ, నిరంతరం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే జగదీష్ పుట్టిన రోజును పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని అన్ని బూత్‌ల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఈ వేడుకలను పండుగలా నిర్వహించారు.డివిజన్ లోని ప్రతి బూత్‌లోనూ అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు భారీ కేకులను



మిగతా 2 లో...

## ఓటు మన హక్కు కాపాడుకోవడం మన బాధ్యత... ఏఎంసి దోమ

**సర్ ప్రోగ్రాం లో పాల్గొన్న ఆనంద్, ఐ.యన్.టీ.యూ.సి కోటి**

**సత్తుపల్లి జూలై19(ప్రజా జ్యోతి )** ఓటు మన హక్కు కాపాడుకోవడం మన బాధ్యత అని,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,ఐ.యన్.టీ.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం జహార్ కాలనీలో బి.ఎల్.ఓ. ఆధ్వర్యంలో నిర్వహించిన సర్ ప్రోగ్రాంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు సర్ ప్రోగ్రాం



మిగతా 2 లో...

# అందెశ్రీ జయంతి వేడుకల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి



(మొదటి పేజీ తరువాయి...)

మల్లు బట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎంపీలు ఎమ్మెల్సీలు హాజరవుగా, ఆయన జయంతి వేడుకలకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై ఆయన కు నివాళులు ఘనంగా అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ పోరాట స్ఫూర్తిలో ఆయన రచించిన గానం జయ జయ హే తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శమని,మాయమై పోతున్నాడన్న మనిషి అన్న వాడు మంచి ఆదరణ పొందినది అని,ఆయన జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన రచించిన గీతాన్ని రాష్ట్ర గీతాలు విద్యార్థి అంకితం చేయటం అదృష్టమని, నాలుగు కోట్ల మంది గొంతులో ఆపాటే ఉన్నదని అన్నారు.

# ఓటు మన హక్కు కాపాడుకోవడం మన బాధ్యత... ఏఎంసి దోమ

(మొదటి పేజీ తరువాయి...)

యొక్క ప్రాముఖ్యత, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని, అవసరమైన పత్రాలను బి.ఎల్.ఓ.కు సమర్పించాలని సూచించారు. మన ఓటును మనం కాపాడుకోకపోతే ఓటు ఉండదని, మన బాధ్యత ప్రకారం ఓటు అప్డేట్ చేసుకొని ఆన్లైన్లో చూసుకోవాలని అన్నారు.డబల్ ఓట్లు,దొంగ ఓట్లు పూర్తిగా నిర్మూలనకై సర్ ప్రోగ్రాం ఉపయోగపడు తుందని, దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని ఓటు కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తన్నీరు శ్రీనివాస్, శ్రీపాటి శ్రీనివాస్, గుంజ వెంకటేశ్వర్లు, శోభన్ బాబు,సుభాని,షఫీ,ఇక్బాల్, రాజు, శ్రీను స్థానిక నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారికి ఆశీస్సులు అందించిన సండ్ర వెంకట వీరయ్య



**కల్లూరు, జూలై 19: ప్రజా జ్యోతి** మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం కల్లూరు మండలంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ 8వ వార్డు పరిధిలోని విశ్వబ్రాహ్మణ కాలనీ చెందిన బీఆర్ఎస్ బీసి సెల్ మండల నాయకులు పోలోజు గోపాచారి మనవరాలు సత్యభామ (యూఎస్ఏ) మొదటి పుట్టినరోజు సందర్భంగా వారి స్వగృహానికి వెళ్లి చిన్నారిని ఆశీర్వదించారు. చిన్నారి సత్యభామ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు లక్కినేని రఘు మేకల కృష్ణ కట్ట అజయ్ కుమార్ కాటమనేని వెంకటేశ్వరరావు మున్సిపల్ కౌన్సిలర్ బిఆర్ఎస్ యువజన మండల అధ్యక్షుడు పెడకంటి రామ కృష్ణ కొరకొప్పు ప్రసాద్ మండల ఉపాధ్యక్షుడు బానోతు కృష్ణ మైనార్టీ సెల్ నాయకులు షేక్ కమ్లి జానీ మండల నాయకులు పిచ్చిరెడ్డి శ్రీను కృష్ణరఘునాథ గూడెం మాజీ సర్పంచ్ లు కావేటి నరసయ్య కుక్క అంజన్ రావు వార్డు సభ్యులు పోనుగు మాటి శ్రీను బలుసు పాటి జగ్గారావు కృష్ణయ్య బంజర నాయకులు శ్రీకాంత్ చారి శిరసాని రాజు వెంకటయ్యతో పాటు విశ్వబ్రాహ్మణ కాలనీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రూ. 1000 కోట్ల వ్యాపార మార్కును అధిగమించిన భద్రాద్రి బ్యాంక్

(మొదటి పేజీ తరువాయి...)

మొత్తం వ్యాపారం బ్యాంకు చరిత్రలో తొలిసారిగా రూ. 1000 కోట్లకు పైగా వ్యాపారాన్ని నమోదు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది.

మార్కెట్ వాటా: తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం సహకార బ్యాంకుల వ్యాపారంలో భద్రాద్రి బ్యాంక్ 5 శాతం వాటాను కైవసం చేసుకుంది.డిపాజిట్లు & రుణాలు: 2026 మార్చి 31 నాటికి బ్యాంకు డిపాజిట్లు రూ. 629.06 కోట్లకు, రుణాలు రూ. 401.10 కోట్లకు చేరాయి.

లాభాలు: గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు రూ. 151.39 లక్షల నికర లాభాన్ని ఆర్జించింది. రుణాల వితరణ మరియు వసూళ్లలో బ్యాంకు ముందంజలో ఉంది.

శాఖల విస్తరణ: గత ఏడాది 4 కొత్త శాఖలను ప్రారంభించామని, ఇందులో భాగంగా తొలిసారిగా హైదరాబాద్ లో బ్రాంచ్ ను నెలకొల్పినట్లు తెలిపారు.ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 9 జిల్లాలలో 25 శాఖలతో



బ్యాంకు విస్తరించింది.

విశ్వాసం: ప్రస్తుతం బ్యాంకు 21,849 మంది వాటాదారుల గట్టి నమ్మకంతో 30వ వసంతంలోకి విజయవంతంగా అడుగుపెడుతోందని చైర్మన్ ప్రకటించారు.

ప్రముఖుల ప్రశంసలు – అభినందనలు:

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ

మూడు దశాబ్దాలుగా ఎటువంటి ఆటంకాలు లేకుండా, కస్తమర్ల నమ్మకాన్ని చూరగొంటూ 25 శాఖలతో వెయ్యి కోట్ల వ్యాపార లావాదేవీలు నిర్వహించడం భద్రాద్రి బ్యాంకు సాధించిన గొప్ప విజయమని అభినందించారు.

సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

కస్టమర్ల సేవలో 30 వసంతాల పాటు పారదర్శకమైన, నాణ్యమైన సేవలను అందించడం అత్యంత అపూర్వమైన విషయమని కొనియాడారు.

అంబికా కృష్ణ మాజీ ఎమ్మెల్యే

30 సంవత్సరాల క్రితం నాటిన ఒక చిన్న మొక్క, నేడు అంచలంచెలుగా ఎదుగుతూ 25 శాఖల మహావృక్షంగా విస్తరించి ఇతోధిక సేవలు అందించడం నిజంగా ప్రశంసనీయమన్నారు.

ముఖ్యులు:

ఈ సభలో అతిథులుగా జిల్లా కలెక్టర్ దివాకర టీ. ఎస్. , సహకార శాఖ జాయింట్ రిజిస్ట్రార్ గట్టు గంగాధర్ పాల్గొన్నారు. రిసెప్షన్ కమిటీ సభ్యులుగా వైస్ చైర్మన్లు సన్నె ఉదయ్ ప్రతాప్,వేములపల్లి వెంకటేశ్వర రావు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు దేవత రాజారావు,మద్ది పిచ్చయ్య, రాజ్ పురోహిత్ చెన్ సింగ్,వై.వి.యస్. రావు, రంగా నాగ శ్రీనివాస రావు, దారా జీవన్ రాం, కర్లపూడి నర్మద, కపిలవాయి జయప్రద,బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ సభ్యులు, వివిధ శాఖల మేనేజర్లు,పూర్వ డైరెక్టర్ గుర్రం ఉమామహేశ్వర రావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.సమావేశం ముగింపులో బ్యాంక్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి నాగుబండి శ్రీనివాసరావు వందన సమర్పణతో ఈ 29వ వార్షిక సర్వసభ్య సమావేశం విజయవంతంగా ముగిసింది.

# అంబరాన్నంటిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిపూడి జగదీష్ జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి...)

ఏర్పాటు చేశారు.అభిమానుల కోలాహలం, డప్పు చప్పుళ్లు,బాణసంచా క్రాకర్ల మధ్య జగదీష్ కేకులు కట్ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. అభిమానులు ఆయనపై పూల వర్షం కురిపించి గజమాలతో సత్కరించారు.సంబరాలు అంబరాన్నంటడంతో డివిజన్ అంతా కాంగ్రెస్ జెండాలతో, జగదీష్ పుట్టినరోజు ఫ్లెక్సీలతో కళకళలాడింది.

**తుమ్మల వెంటే ... నా ప్రయాణం – గుడిపూడి జగదీష్**

గుడిపూడి శ్రీనివాసరావు,భారతమ్మల మూడవ కుమారుడైన గుడిపూడి జగదీష్..మొదటినుంచీ నిబద్ధత గల రాజకీయ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు వీర అభిమాని జగదీష్,మంత్రి తుమ్మల అడుగుజాడల్లోనే నడుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు.నా రాజకీయ ప్రస్థానం, నా ప్రయాణం ఎప్పుడూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటే. ఆయన స్ఫూర్తితోనే నేను రాజకీయాల్లో ప్రజాసేవ చేస్తున్నాను. తుమ్మల నాయకత్వంలో ఖమ్మం నియోజకవర్గాన్ని, ముఖ్యంగా 44వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా ధ్యేయం." అని జగదీష్ స్పష్టం చేశారు.నిత్యం ప్రజల కోసమే నా సేవ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జగదీష్‌ను డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తనపై చూపిస్తున్న ఈ అపారమైన ప్రేమకు, అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని భావోద్వేగానికి లోనయ్యారు.ప్రజాసేవ కోసమే తన జీవితాన్ని అంకితం చేస్తానని, డివిజన్ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ముందుంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడమే తన లక్ష్యమన్నారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, వివిధ బూత్ కమిటీల కన్వీనర్లు, మహిళా నాయకురాళ్లు, సోషల్ మీడియా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొని జగదీష్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ప్రజలు, అభిమానులు కోరుకుంటున్నారు.

# మధిర అభివృద్ధికి మల్లు భట్టి విక్రమార్క మరో చరిత్ర

## కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నూతన ప్రభుత్వ జె యన్ టి యు ఇంజినీరింగ్ కళాశాల స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా అనుమతి మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, మధిర నియోజకవర్గానికి ప్రభుత్వ జె యన్ టి యు ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే భట్టి విక్రమార్క దూరదృష్టి ఫలితమే ఈ కళాశాల అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం మధిర ప్రాంత విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలను మరింత విస్తరించడంతో పాటు, నియోజకవర్గ విద్యా ప్రగతికి కొత్త దిశను చూపుతుందని అన్నారు. మధిర ప్రజల ఆశయాలను నెరవేర్చుతూ విద్యా రంగంలో చిరస్మరణీయ నిర్ణయం తీసుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బొబ్బిళ్ళపాటి బాబురావు పేర్కొన్నారు.

# పంచాయితీ కార్మికుల రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలి




**కల్లూరు, జూలై 19: ప్రజా జ్యోతి** ఈనెల 26న ఖమ్మం జిల్లా రఘునాధపాలెం లోనే గణేష్ గార్డెన్ కళ్యాణ మండపంలో నిర్వహించనున్న ఏఐటీయూసి గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహా సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. మహాసభ సన్నాహక సమావేశం ఆదివారం కల్లూరు మండలం లింగాల గ్రామంలో సత్తుపల్లి డివిజన్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసి అధ్యక్షుడు మాగంటి రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నరసింహారావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మహాసభ వేదికగా కీలక తీర్మానాలు ఆమోదించి వాటిని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్మికుల హక్కుల సాధనకు ఈ మహాసభ దోహదపడుతుందని అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య వైరా మండల నాయకుడు ఖమ్మంపాటి సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి రాజశేఖర్ మండల కార్యదర్శి జానపాటి మల్లేష్ మండల నాయకులు మట్టూరు శేషగిరిరావు బానోతు రమేష్ మండలంలోని పలు గ్రామ పంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

# అందరి మనసులు గెలుచుకుంటున్న ఆకలి అందరిదీ గ్రూప్






- **పేదవారికి కష్టమొస్తే నేనున్నా అని తెలియజేసేదే ఈ ఆకలి అందరిదీ గ్రూప్**

**చింతకాని జులై 19 ప్రజా జ్యోతి** ప్రతినిధి: తెలుగు రాష్ట్రాలలో అందరి మన్ననాలు గెలుచుకుంటున్న ఆకలి అందరిదీ గ్రూప్ ప్రజల్లో విశిష్ట ఆదరణ పొందుతుంది.ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో వికలాంగురాలైన కంకిపాటి నాగమ్మకు జూలై నెల సహాయాన్ని అందించడం జరిగినది.ప్రతి నెల పేదవారికి తన వంతుగా సహాయం చేసే ఈ ఆకలి అందరిదీ గ్రూపుకి తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆకర్షితులై తమవంతుగా మేమున్నాం అంటూ ఈ గ్రూపులో సభ్యులుగా చేరడం విశేషం. ఈ రోజుల్లో కొంతమంది వ్యక్తులకు తల్లిదండ్రులను భారంగా భావిస్తున్న కాలంలో మేమున్నాం అంటూ కలిసికట్టుగా ఈ యొక్క గ్రూపును సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్న గ్రూపు సభ్యులందరికి ప్రజానికం కృతజ్ఞతలు తెలియపరుస్తున్నారు. ఎంతోమంది పేదవారి ఆకలి తీరుస్తున్న ఈ గ్రూపు సభ్యులందరికీ పేదవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని సహాయం తీసుకున్న ప్రతి పేద కుటుంబం ఈ గ్రూపు సభ్యుల అందరిని ఆశీర్వదించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి, కడమంచి గోపయ్య,భహటం పనిరాజు,దేశబోయిన కొండలు, మేకల వెంకటేష్,ముత్తరావు, మదన్ మోహన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు గ్రామంలో అంగరంగ వైభవంగా ఆషాడ మాస బోనాలు

- **పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజలు**



**చింతకాని జులై 19 ప్రజాజ్యోతి :**ఆషాడ మాసం బోనాల ప్రారంభం సందర్భంగా ఈరోజు ప్రొద్దుటూరు గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామములోని మహిళలందరూ బోనాలు ఎత్తుకొని గ్రామ పురవీధుల్లో వైభవంగా ఊరేగింపుగా బయలుదేరి ప్రొద్దుటూరు గ్రామంలోని పురాతన శివాలయం దగ్గరకు వెళ్లి పూజలు నిర్వహించి అక్కడ నుంచి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి శ్రీ ఆదిపరాశక్తి అమ్మవారు కొలువైయున్న ఆనంద నిలయంలో గ్రామ ప్రజలందరూ వైభవంగా ఆదిపరాశక్తి అమ్మవారికి గ్రామ మహిళలు ప్రజలందరూ బోనాలు సమర్పించారు అనంతరం అనంద నిలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి ప్రొద్దుటూరు గ్రామ పెద్దలు పెంట్యాల పుల్లయ్య ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# సూర్యారావు మృతికి కూసంపూడి నివాళి



**సత్తుపల్లి జూలై 19(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ కానిస్టేబుల్ పెద్దిరెడ్డి సూర్యరావు గుండెపోటుతో ఆదివారం మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,14 వార్డ్ కౌన్సిలర్ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని, కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఓగ్గు జగ్గారెడ్డి, అయినంపూడి సత్యనారాయణ , తడకమల్ల, ప్రకాష్‌రావు, కాలనేని కాంతారావు, క్లబ్ వెంకటేశ్వరరావు, మిద్దె శీను బాబు తదితరులున్నారు.

# వానలు కురవాలని పూజలు





**నేలకొండపల్లి, జూలై 19 ప్రజా జ్యోతి:**వనాలు కురవాలని .....పంటలు పండాలని మండల కేంద్రంలో ఆదివారం సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ఆధ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..గ్రామంలో ఎలాంటి విపత్తులు రాకుండాప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని.. పాడి పంటలతో సిరిసంపదలతో ఉండాలని కోరుతూ బోడ్రాయి కి జలాబి షేకం చేశారు. మహిళలు ఆటా.,. పాటలతో సందడి చేశారు. గ్రామస్తులు పెద్ద త్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి మాట్లాడా రు....వనాలు లేక ఇబ్బందులు పడుతున్న కరువు పరిస్థితులలో గ్రామానికి ఎలాంటి చెడు జరగకుండా మంచి జరగాలని శాంతి పూజలు చేయటం ఆనవాయితీ అన్నారు. అందుకే గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు చింతమళ్ల చిందు. మాదాసు సుజాత, గడ్డం చంద్రకళ, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# విశ్వవాణి ప్రార్ధన మందిరానికి మంచి నీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్ లోయ ఉపేందర్



**చింతకాని జులై 19, ప్రజాజ్యోతి:**మండలంలోని నరసింహపురం గ్రామంలో ఉన్న విశ్వవాణి ప్రార్థన మందిరానికి ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న తాగు నీటి సమస్యకు గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్ శాశ్వత పరిష్కారం చూపించారు.ప్రార్థన మందిరం ప్రారంభమైనప్పటి నుంచి తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘ పెద్దలు, దైవజనులు, విశ్వాసులు ఇటీవల సర్పంచ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా ఆయన వెంటనే సానుకూలంగా స్పందించారు.గ్రామపంచాయతీ మంచినీటి పైప్‌లైన్‌ను ప్రార్థన మందిరానికి అనుసంధానం చేయాలని నిర్ణయించి, పనులు పూర్తయ్యే వరకు స్వయంగా పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ చొరవతో తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రావడంతో ప్రార్థన మందిరానికి వచ్చే విశ్వాసుల ఇబ్బందులు తొలగిపోయాయి.ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ఆరాధన అనంతరం సర్పంచ్ లోయ ఉపేందర్ చేతుల మీదుగా నీటి పంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవ. పి. విజయకుమార్ మాట్లాడుతూ, ప్రార్థన మందిరానికి అత్యంత అవసరమైన మంచినీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ సేవాభావం అభినందనీయమని పేర్కొన్నారు.సంఘ పెద్దలు, దైవజనులు,విశ్వాసులు సర్పంచ్ లోయ ఉపేందర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే ప్రజాప్రతినిధుల వల్లే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# వ్యవసాయ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**నేలకొండపల్లి, జూలై 19 ప్రజా జ్యోతి :** వ్యవసాయ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంఘం జిల్లా నాయకులు కాశిబోయిన అయోధ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు...వ్యవసాయ కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా. వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లు లో వ్యవసాయ కార్మికుల కు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల చట్టం ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నిత్యవసర సరుకులు ధరలు పెరిగినందున్న వ్యవసాయ కూలీల వేతనాలు కూడ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు మేకల బాబు, భూరుగుగడ్డ శ్రీను. గుంజి నాగరాజు, కందగట్ల సైదులు, మద్దెల కాళహస్తి, పామ్యేలు, తిరపతిరావు, బొడ్డ సుధాకర్, బుడిగ కృష్ణయ్య, పొటపింజర శ్రీకాంత్ గట్టిగుండ్ల దాసు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధనకై జూలై 20 న "ఛలో హైదరాబాద్"

- **తెలంగాణ ఉద్యమకారుల వేదిక TUV మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు**



**నేలకొండపల్లి, జులై 19 ప్రజాజ్యోతి:**హైదరాబాద్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమనేతలకు కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన కే కే కమిటీ ఆహ్వానం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు 6 గ్యారంటీలలో భాగంగా హామీలు ఇచ్చిన వాటిపై ఈ రోజు చర్చా వేదిక. ఆదివారం విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక నేలకొండపల్లి మండల గౌరవ అధ్యక్షులు బొడ్డు బాబురావు మాట్లాడుతూ అమరవీరుల స్మారక జ్యోతి, హైదరాబాద్ నందు ఈ యొక్క కమిటీ వేదికలో ఉద్యమకారులకు సంబందించిన అంశాలపై ప్రభుత్వం చర్చలకు పిలుపునిచ్చిన సందర్భం గామన హక్కులపై మన గళం వినిపించవాల్సిందిగా కోరుచున్నాము. కావున తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి ఉద్యమ కారులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా ఆహ్వానిస్తున్నాము.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మత్కేపల్లి గ్రామ సర్పంచ్



**చింతకాని జులై 19ప్రజాజ్యోతి :** తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని మత్కేపల్లి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపతి ,ఉప సర్పంచ్ పగడాల పుల్లమ్మ కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తలసేమియా బాధితులకు తరచూ రక్తం అవసరమవుతుందని,వారి ప్రాణాలను కాపాడడంలో స్వచ్ఛంద రక్తదాతల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు.ప్రతి ఆరోగ్యవంతుడు నిర్భయంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు.మానవత్వానికి ప్రతీకగా నిర్వహిస్తున్న ఈ రక్తదాన శిబిరంలో యువత, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మధిరలో ప్రభుత్వ జెఎన్ టియూ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు

- డిప్యూటీ సీఎం కు ధన్యవాదాలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్



**చింతకాని జులై 19ప్రజాజ్యోతి :** మధిర అభివృద్ధికి మరో చారిత్రాత్మక అడుగు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ గౌడ్ మధిర నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నూతన ప్రభుత్వ జెఎన్ టియూ ఇంజినీరింగ్ కళాశాల స్థాపనకు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా అనుమతి మంజూరు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుపల్లి భాస్క ర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ,విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి,మధిర నియోజకవర్గానికి ప్రభుత్వ జెఎన్టియూ ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ము ఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే భట్టి విక్రమార్క దూరదృష్టి ఫలితమే ఈ కళాశాల అని పేర్కొన్నా రు. ఈ నిర్ణయం మధిర ప్రాంత విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలను మరిం త విస్తరించడంతో పాటు, నియోజకవర్గ విద్యా ప్రగతికి కొత్త దిశను చూపుతుందని అన్నారు. మధిర ప్రజల ఆశయాలను నెరవేర్చుతూ విద్యా రంగంలో చిరస్మరణీయ నిర్ణయం తీసుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున, అలాగే మధిర నియోజకవర్గ ప్రజల తరపున హృ దయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మడుపల్లి భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మకు ఆషాఢ మాసం బోనాలు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ఎర్రుపాలెం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లికి బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను తలపై ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయాలకు చేరుకుని అమ్మవారికి సమర్పించారు.డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు, మంగళ వాయిద్యాల నడుమ బోనాల ఊరేగింపులతో, ప్రభ బండ్లు కట్టుకొని గ్రామం లో కలియతిరిగారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజల సహకారంతో బోనాల ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.



# విద్యా ప్రదాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- మధిర కు ఇంజనీరింగ్ కాలేజ్ ఒక వరం..
- ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు జీవోను విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు



**మధిర ప్రజా జ్యోతి** సమాజ అభివృద్ధిలో కీలక భాగం అయిన విద్య అన్ని వర్గాల ప్రజలకు అందాలనే సదా ఉద్దేశంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిరకు ఇంజనీరింగ్ కాలేజీ ఎంత అవసరమో అనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి మధిరకు ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేయటం మధిర ప్రాంతానికి ఒక వరం లాంటిదని అందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విద్యాప్రదాతగా కొనియాడుతున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల అధ్యక్షులు పారుపల్లి విజయ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కోన దని కుమార్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చావా రామకృష్ణ రంగాహనుమంతరావు జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు తదితరులు మాట్లాడుతూ మధిర ప్రాంతానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఎంతో అవసరమని పేద బడుగు బలహీన వర్గాలకు ఇది ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర ప్రాంత అభివృద్ధికి ఇప్పటికే వందల కోట్ల రూపాయలు కేటాయించి ఆగు త్రాగునీరు విద్య వైద్యం ఆరోగ్యం అనేక అంశాలపై దృష్టి పెట్టారు దానిలో భాగంగానే మధిర కి ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేయించడం ఎంతో గొప్ప విషయం అని ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేయటంలో విద్యా ప్రదాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు. మధిరకు ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయటం పట్ల ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కూడా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు జీవో పత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, ఎర్రిపాలెం నాయకులు మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి చిట్టిబాబు తన్నీరు రామకృష్ణ రంగా శీను చింతకాని మండలం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులకు ఆహ్వానం



**మధిర ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్,కామర్స్, కంప్యూటర్ సైన్స్ &అప్లికేషన్స్, కెమిస్ట్రీ,బోటనీ, జువాలజీ,ఫిజిక్స్,గణితం,సబ్జెక్టుల్లో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.రవీంద్రా రెడ్డి తెలిపారు. అభ్యర్థులు సంబంధిత ధృవీకరణ పత్రాలతో ఈనెల 20వ తారీఖు సోమవారం నుండి 22 వ తారీఖు బుధవారం సాయంత్రం 4గంటలలోపు తమ దరఖాస్తులు కళాశాలలో అందజేయాలని వివరించారు. ఎస్టీ, ఎస్టీ అభ్యర్థులకు పీజీ లో 50%శాతం, ఇతర అభ్యర్థులకు పీజీ లో 55%శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. పీహెచ్ డి, నెట్, సెట్ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, బోధన అనుభవానికి వెయిటేజ్ ఇస్తామని వివరించారు. ఈనెల 24న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని, 9440257256, 9441786508, 9553359879, 91777348793 ను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.పరిపాలన కారణాల రీత్యా సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించుట లేదని, ఈ విషయాన్ని ప్రజలు గమనించి, ఎవరూ కూడా దరఖాస్తులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళలకు గాయాలు

**బోనకల్, జులై 19 (ప్రజా జ్యోతి) :** రోడ్డు ప్రమాదంలో మహిళలకు గాయాలైన సంఘటన మండల పరిధిలోని జానకిపురం సమీపంలో మధిర – బోనకల్ క్రాస్ రోడ్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన దంపతులు మధిరలో నివాసం ఉంటూ టీ దుకాణం నిర్వహిస్తున్నారు. ఆదివారం ద్విచక్ర వాహనం పై ఖమ్మంలోని బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి వెళ్తున్నారు. ఆ క్రమంలో బోనకల్ – మధిర క్రాస్ రోడ్ సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో వెనుక కూర్చున్న మహిళ మోహన్ దేవి (35) రోడ్డుపై పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆమెకు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 కి సమాచారం అందించారు. ముందుగా గాయాలైన మహిళకు 108 సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## సమాజం కోసం కవులు, కళాకారులు పని చేయాలి

- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు



**బోనకల్, జులై 19 (ప్రజా జ్యోతి):** ప్రత్యామ్నాయ, సమైక జీవన సౌందర్యం వెల్లి విరిసే సమాజం కోసం అభ్యుదయ కవులు, కళాకారులు, రచయితలు పని చేయాలని, సాంస్కృతిక రంగంలో మార్పులు ద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం జరిగిన స్టడీ సర్కిల్ లో సాంస్కృతిక రంగంలో మార్పులు అనే అంశంపై ఆయన మాట్లాడారు. ఈ స్టడీ సర్కిల్ కు కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. రాజుల కాలం నుండి కవులు, కళాకారులు, రచయితలు ఒకే రకంగా లేరన్నారు. నేడు కూడా దోపిడీ శక్తులకు భజన చేసే వారు, వాటిని నిరోధించేందుకు ప్రయత్నం చేస్తున్న వారూ ఉన్నారన్నారు. సమాజంలో సంప్రదాయాలను యథాతథంగా కొనసాగేలా ఉండే కార్యక్రమాలు, సంస్కృతిని కాకుండా ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతిని నిర్మించేందుకు, వాటిని ప్రజలు ఆచరించేలా చైతన్య పరిచేందుకు రచనలు, కళలు దోహదం చేయాలన్నారు. దేశంలో ప్రశ్నించే, ఆలోచింపజేసే, ప్రగతిశీల శక్తులను నిలువరించేందుకు, నిర్బంధించేందుకు పాలకులు కుట్రలు చేస్తున్నారని, వాటిని నిస్సిగ్గుగా బహిరంగంగా సమర్థించే లంపెన్ శక్తులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కళ కల కోసమో, కాసుల కోసమో కాకుండా ప్రజలను జాగృతం చేసేందుకు ఉపయోగపడాలన్నారు. నేటి కార్పొరేట్ సంస్కృతిలో పాలకులను పొగుడుతూ పాటలు రచించి సంపాదించేవారు, వాటి ఆధారంగా డిజేలతో విష సంస్కృతివైపు యువతను నడిపిస్తున్నశక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతను ఆలోచించకుండా, ప్రశ్నించకుండా, పోరాటాలవైపు మళ్ళకుండా చేసే సాంస్కృతిక కార్యక్రమాలకు భిన్నంగా ఆచరణలో ప్రత్యామ్నాయ కార్యక్రమాలు, కళలు రూపొందించేందుకు అభ్యుదయ రచయితలు ముందుకు రావాలని, వారిని ప్రజలు కాపాడుకోవాలని, ప్రోత్సాహం అందించాలని కోరారు. ఇది జరుగుతుంటే సమాజం మళ్ళీ అంధకారంలోకి నెట్టబడడం ఖాయమన్నారు. ప్రస్తుతం దేశంలో దుర్మార్గమైన, ప్రమాదకరమైన సంస్కృతిని పెంచేందుకు పాలకులు ప్రయత్నం చేస్తుండడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కిలారు సురేష్, గుగులోతు నరేష్, బొప్పాల రమేష్, చేపూరి వెంకటేశ్వర్లు, కొండేటి అప్పారావు, జొన్నలగడ్డ సునీత, కుక్కల కోటేశ్వరరావు, కూచిపూడి మురళి, కౌసాని సూర్యప్రకాష్ రావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, గండు సైదులు, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.